
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
శుక్రవారం 22 మార్చి 2024



పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఏసీపీ

జన్నారం, మార్చి 21: జిల్లా సరిహద్దు గ్రామాలైన ఇందన్‌పల్లితోపాటు సమస్యాత్మక ప్రాంతమైన రేండ్లగూడలోని పోలింగ్ కేంద్రాలను ఏసీపీ ప్రకాష్ గురువారం సందర్శించారు. ఏసీపీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి బందోబస్తు నిర్వహిస్తామన్నారు. వాహనాలను తనిఖీ చేశారు. ఎస్ఐ రాజవర్ధన్, పోలీసులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ | 6:29
శుక్రవారం
సహర్ | 4:55
శనివారం

లక్ష్యం పూర్తయ్యేనా?

సింగరేణి ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నులు

పది రోజుల్లో ముగియనున్న ఆర్థిక సంవత్సరం

లక్ష్యసాధనలో బెల్లంపల్లి ఏరియా

వెనుకబడిన మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియా

రోజువారీ లక్ష్యాలతో ముందుకు వెళ్తున్న ఉద్యోగులు



శ్రీరాంపూర్, మార్చి 21 : ఆర్థిక సంవత్సరం ముగింపునకు మరో పది రోజులే మిగిలి ఉంది. ఈ గడువులో సింగరేణి వ్యాప్తంగా 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాల్సి ఉండగా 96.3 శాతం సాధించింది. బెల్లంపల్లి రీజియన్ వ్యాప్తంగా లక్ష్య సాధనకు అధికారులు, ఉద్యోగులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోజువారీ నిర్దేశాలతో ముందుకు వెళ్తున్నారు.

ఈనెల 31 నాటికి సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగాల్సి ఉంది. అనుకున్న మేర లక్ష్యం పూర్తయితే అధిక లాభాలు రావడంతోపాటు సంస్థ వృద్ధి రేటు పెరుగుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా, అనుకున్న మేరకు ఉత్పత్తిని సాధించలేకపోతున్నామని గ్రహించిన సీఎండీ బలరాం ప్రత్యేక సమావేశాలకు శ్రీకారం చుట్టారు. అన్ని విభాగాల అధికారులు, యూనియన్ నాయకులతో కలిసి ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించారు. గనుల్లో బొగ్గు ఉత్పత్తి పెంచడం, ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడం, నాణ్యతా ప్రమాణాలు పెంచడం, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలున్నాయి. వీటికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేశారు. ప్రతీ గనిని సందర్శించి ఉత్పత్తి, ఉత్పాదకతపై చర్చించారు. ఒక్కో కార్మికుడు ఉత్పత్తికి ఏ మేరకు సహకరించాలి, యంత్రాలను ఏ మేరకు వినియోగించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. డైరెక్టర్లు సైతం రోజు ఏదో ఒక ఏరియాలో పర్యటించి ఉత్పత్తిని సమీక్షిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యాన్ని చేరుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

బెల్లంపల్లి రీజియన్‌లో...

ఇప్పటికే అన్ని ఏరియాల్లో సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నులు కాగా, మార్చి 20వ తేదీ వరకు 64.57 మిలియన్ టన్నులు సాధించింది. బెల్లంపల్లి రీజియన్‌లో బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలున్నాయి. బెల్లంపల్లి ఏరియాలో వార్షిక నిర్దేశిత లక్ష్యం 35.06లక్షల టన్నులు కాగా, ఈ నెల 20వ తేదీ నాటికి 36.73 లక్షలు టన్నుల బొగ్గు ఉత్పత్తి (105శాతం) కాగా, 1.67 లక్షలు అదనంగా వెలికితీశారు. మందమర్రి ఏరియాలో 44.80 లక్షల టన్నులు కాగా, 40.60 లక్షల టన్నులు ఉత్పత్తి(91శాతం) చేయగా, ఇంకా 4.20 లక్షల టన్నులు తీయాల్సి ఉంది. శ్రీరాంపూర్ ఏరియాకు నిర్దేశించిన లక్ష్యం 64.58 లక్షల టన్నులు కాగా, 20వ తేదీ వరకు 56.70 లక్షల టన్నులు ఉత్పత్తి (88శాతం) జరిగింది. ఇంకా 7.87లక్షల టన్నులు వెలికితీయాల్సి ఉంది. కానీ మిగిలిన రోజుల్లో మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలు ఉత్పత్తి సాధించే అవకాశం కనిపించడం లేదు.

20వ తేదీ నాటికి లక్ష్యం, చేరుకున్న ఉత్పత్తి లక్షల టన్నుల్లో...

బెల్లంపల్లి ఏరియా

గని పేరు	లక్ష్యం	సాధించింది
ఖైరిగూడ ఓసీపీ	31.54	36.73

మందమర్రి ఏరియా

గని పేరు	లక్ష్యం	సాధించింది
ఎస్‌కె	2.30	0.65
కెకె 1	0.30	0.16
కెకె 5	1.94	1.91
కాసిపేట	3.24	1.42
ఆర్‌కె 1ఎ	0.40	0.23
ఆర్‌కె ఓసీపీ	14.21	18.11
కాసిపేట 2	2.91	0.94
కెకె ఓసీపీ	19.44	17.15

శ్రీరాంపూర్ ఏరియా

గని పేరు	లక్ష్యం	సాధించింది
ఆర్‌కె 5	2.70	2.71
ఆర్‌కె 6	1.75	1.90
ఆర్‌కె 7	3.50	3.27
ఆర్‌కె న్యూటెక్	1.55	1.55
ఎస్‌ఆర్‌పి 1	1.45	1.11
ఎస్‌ఆర్‌పి 3, 3ఎ	2.72	2.23
ఇందారం 1ఎ	2.33	1.89
శ్రీరాంపూర్ ఓసీపీ	34.04	30.16
ఇందారం ఓసీపీ	14.58	11.85

లక్ష్యాన్ని సాధించిన గనులు

బెల్లంపల్లి ఏరియాలో ఖైరిగూడ ఓసీపీ 116 శాతం, మందమర్రి ఏరియాలో ఆర్‌కె ఓసీపీ 127 శాతం, శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్‌కె 6 గని 109 శాతం, ఆర్‌కె 5 గని 103 శాతం, ఆర్‌కె న్యూటెక్ గని 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించాయి. ఇప్పటికే నిర్దేశిత లక్ష్యంలో ముందున్నాయి. మిగతా గనులు 100 శాతం ఉత్పత్తి కోసం రోజువారీ నిర్దేశిత లక్ష్యాలతో ముందుకు వెళ్తున్నాయి. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరంలలో 67.13 మిలియన్ టన్నులు కాగా, ప్రస్తుతం ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) ఇప్పటికే 64.63 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరిగింది. మిగిలిన బొగ్గును వెలికి తీసేందుకు సంస్థ ఉద్యోగులు శ్రమిస్తున్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీకృష్ణ



మంచిర్యాల, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. ఏఐసీసీ గురువారం రాత్రి విడుదల చేసిన రెండో జాబితాలో వంశీకి చోటు కల్పించింది. వంశీకృష్ణ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివే కానంద తనయుడు. పెద్దపల్లి ఎంపీ టికెట్ కోసం కాంగ్రెస్ నుంచి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత, పెర్క శ్యామ్, ఆసంపల్లి శ్రీనివాస్ తదితరులు పోటీ పడ్డారు. కాంగ్రెస్ అధిష్ఠానం గడ్డం వంశీకృష్ణ వైపు మొగ్గు చూపింది.

పోషణ పక్షోత్సవాలు



పోషణ ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

బెల్లంపల్లి, మార్చి 21: బెల్లంపల్లి 1 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి తల్లులకు, గర్భిణీలకు పోషకాహారం, చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. 3 నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. అనంతరం తల్లులు, పిల్లల చేత పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ టీచర్ అనురాధ, పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



జన్నారం, మార్చి 21 : మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని పోచమ్మ ఆలయ 5వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో గురువారం బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు ఇంటికో బోనం చొప్పున బోనాలను ఎత్తుకుని ఆలయానికి చేరుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జాడి గంగాదర్, చంద్రయ్యవెంకట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటల పరిశీలన



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

దండేపల్లి, మార్చి 21: మండలంలో బుధవారం కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయాధికారి కల్పన గురువారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతుల వారీగా పంట నష్టపరిహారం సర్వేను మూడు నాలుగు రోజుల్లో పూర్తి చేసి కలెక్టర్‌కు అందిస్తామన్నారు. ఏవో రంజిత్‌కుమార్, ఏఈవో శరణ్య, పాల్గొన్నారు.

జన్నారం: తిమ్మాపూర్, రాంపూర్, చింతగూడ, సింగారాయపేట గ్రామాల్లో వడగండ్ల వానతో పంటలు నష్టపోగా గురువారం ఏవో సంగీత పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఈ గ్రామాల్లో 11 ఎకరాల్లో మొక్కజొన్న, 76 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగిందని తెలిపారు. పంట నష్టంను ఉన్నతాధికారులకు తెలియజేయనున్నట్లు తెలిపారు. రైతులు పాల్గొన్నారు.

సజావుగా పదో తరగతి పరీక్ష

ఏసీసీ, మార్చి 21: పదో తరగతి పబ్లిక్ పరీక్ష గురువారం జిల్లాలో సజావుగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా 52 పరీక్ష కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులు 9279 మందికి గాను 9260 మంది పరీక్షకు హాజరయ్యారు. బ్యాక్‌లాగ్ విద్యార్థులు 18 మందికి 15 మంది పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 9297 మందికి గాను 9275 మంది పరీక్షకు హాజరు కాగా 22 మంది గైర్హాజరయ్యారు. హాజరైన వారు 99.76 శాతం. రాష్ట్ర విద్యాశాఖ స్టేట్ అబ్జర్వర్ ఉషారాణి బెల్లంపల్లిలోని నాలుగు పరీక్ష కేంద్రాలను, మందమర్రిలోని రెండు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. డీఈవో యాదయ్య 5 పరీక్ష కేంద్రాలను, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ ఒక పరీక్ష కేంద్రాన్ని, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 19 పరీక్ష కేంద్రాలను సందర్శించారు. జిల్లా వ్యాప్తంగా పరీక్ష ప్రశాంతంగా జరిగింది.

108లో ప్రసవం

కాసిపేట, మార్చి 21: మండలంలోని పెద్దాపూర్ చెందిన వెడ్మ స్వప్న గురువారం 108 అంబులెన్స్‌లో ఆడపిల్లకు జన్మనిచ్చింది. స్వప్నకు పురుటి నొప్పులు రావడంతో కుటుంబీకులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో తరలిస్తుండగా నొప్పులు అధికం కావడంతో ఈఎంటీ ఆత్మరాం ప్రసవం చేయగా ఆడపిల్ల జన్మించింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని, అనంతరం కాసిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠినచర్యలు

ఏసీసీ, మార్చి 21: మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం సీపీ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. డయల్ 100, వాట్సాప్, క్యూఆర్ కోడ్ విధానాల్లో ఫిర్యాదు చేస్తే మహిళలు, పిల్లల పట్ల జరిగే నేరాలను అదుపు చేయడానికి షీటీంలు నిరంతరం అందుబాటులో ఉంటాయన్నారు. ఆడపిల్లలు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వారి ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు వేధింపులకు గురైతే షీటీం నెంబర్ 6303923700కు ఫోన్, వాట్సాప్ ద్వారా సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

మహిళల రక్షణ షీటీం బాధ్యత

ఏసీసీ, మార్చి 21: మహిళల రక్షణ షీటీం బాధ్యత అని జిల్లా షీటీం ఇన్‌చార్జి ఎస్ఐ హైమా అన్నారు. గురువారం నందిన నృత్యాలయంలో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో మీ భద్రతే మా లక్ష్యం అనే నినాదంతో అభయ షై ఆటో సేఫ్ అనే మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభిస్తామన్నారు. అప్లికేషన్ ఉపయోగం, ప్రయోజనాల గురించి వివరించారు. నృత్య గురువు కల్పన తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

జైపూర్, మార్చి 21: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా సరిహద్దుల చెక్‌పోస్టుల వద్ద ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోదావరి బ్రిడ్జి, ఇందారం వద్ద చెక్‌పోస్టు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలతో పాటు బస్సుల్లో సైతం తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వాహనాలు తనిఖీ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి సమయంలో రేడియం జాకెట్‌లను ఉపయోగించాలని సిబ్బందికి సూచించారు. అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం, విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్తూ తగిన ధ్రువపత్రాలు లేకుంటే నగదును సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలని సూచించారు. రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదును సీజ్ చేస్తే ఇన్‌కంటాక్స్ శాఖకు అప్పగించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉండే పోలీసులకు కావాల్సిన అవసరాలను ఏర్పాటు చేయాలని అధికా రులకు సూచించారు. గోదావరిఖని ఏసీపీ రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.



ఇందారం చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సీపీ

కోర్టు ఆదేశాల మేరకు

ఆర్డీవో కార్యాలయం సామగ్రి జప్తు



ఆర్డీవో టేబుల్‌ను తీసుకువెళ్తున్న కోర్టు సిబ్బంది, వ్యాన్‌లో తరలిస్తున్న ఫర్నీచర్ , కంప్యూటర్లు

ఏసీసీ, మార్చి 21: జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం సామగ్రిని గురువారం కోర్టు ఆదేశాల మేరకు జప్తు చేశారు. కోటపల్లి మండలం పారుపెల్లి గ్రామంలోని సర్వే నెంబరు 479, 480లలో 23 ఎకరాల పట్టా భూమిని ఐటీడీఏ మల్బరి ప్లాంటేషన్, బిల్డింగ్ నిర్మాణానికి పట్టాదారు అయిన అజ్మీర బేగం నుంచి అప్పటి ఆర్డీవో భూసేకరణ చేపట్టారు. పట్టాదారుకు నష్టపరిహారం చెల్లించకుండానే అధికారులు భూమిని స్వాధీనం చేసుకున్నారు. నష్టపరిహారం చెల్లించాలని పట్టాదారు ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా అధికారులు పట్టించుకోకుండా అజ్మీరబేగంను పట్టాదారుగా గుర్తించలేదు. దీంతో అప్పటి ఆసిఫాబాద్‌లోని అదనపు జిల్లా కోర్టులో కేసు వేసి పట్టాదారుగా 2009లో డిక్లరేషన్ ఆర్డరు పొందారు. అయినప్పటికీ కోర్టు ఆర్డర్‌ను అధికారులు పరిగణనలోకి తీసుకోకపోవడంతో కోర్టు ఆదేశాలు పట్టించుకోవడం లేదని మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. 2023, అక్టోబర్ 4న హైకోర్టు బాధితురాలుకు మూడు నెలల గడువులోగా రూ. 2.92 కోట్లు చెల్లించాలని ఆదేశించింది, ఆరు నెలలు గడిచినప్పటికీ అధికారుల నుంచి స్పందన రాకపోవడంతో హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని మంచిర్యాల సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆశ్రయించింది. మంచిర్యాల కోర్టు ఆదేశాలతో కోర్టు సిబ్బంది బుధవారం ఉత్తర్వులను తీసుకుని మంచిర్యాల ఆర్డీవో కార్యాలయం చేరుకుని ఆర్డీవోతో నష్టపరిహారం చెల్లించాలని సంప్రదింపులు జరిపారు. ఆర్డీవో లిఖిత పూర్వకంగా కొద్ది రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని రాసివ్వాలని అడిగారు. ఆర్డీవో నుంచి సరైన స్పందన రాకపోడంతో కోర్టు సిబ్బంది సామగ్రి, ఫర్నీచర్, కంప్యూటర్‌లను జప్తు చేయడానికి ఒక్క చోటకు చేర్చారు. సామగ్రిని కోర్టుకు తీసుకువెళ్లేందుకు వ్యాన్, కూలీలను తీసుకువచ్చారు. విషయం కలెక్టర్‌కు తెలియడంతో కలెక్టర్, ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవడంతో కోర్టు సిబ్బంది ఫర్నీచర్, సామగ్రిని జప్తు చేయకుండా వెనుదిరిగారు. ఈ విషయంలో పట్టాదారు, పట్టాదారు తరుపు న్యాయవాది అసంతృప్తి వ్యక్తం చేసి కోర్టు ఆదేశాల మేరకు నష్టపరిహారం డబ్బులు చెల్లించాలని లేదా లిఖిత పూర్వకంగా ఎప్పుడు చెల్లిస్తారో రాసివ్వాలని కోరారు. దీంతో చేసేది లేక గురువారం కోర్టు సిబ్బంది ఆర్డీవో కార్యాలయానికి వ్యాన్, కూలీలతో చేరుకుని పట్టాదారు, న్యాయవాది డిమాండ్లను ఆర్డీవోకు తెలియజేశారు. అయినా స్పష్టమైన హామీ లేకపోవడంతో కార్యాలయంలోని టేబుళ్లు, కుర్చీలు, కంప్యూటర్‌లు, ప్రింటర్లు, స్కానర్లు, ఆర్డీవో టేబుల్, తదితర సామగ్రిని వ్యాన్‌లో ఎక్కించి కోర్టుకు తీసుకువెళ్లారు. సామాగ్రిని సీజ్ చేస్తామని చెప్పడంతో ఆర్డీవో మధ్యలోనే వెళ్లిపోగా, సిబ్బంది కూడా మధ్యాహ్నం కార్యాలయం నుంచి వెళ్లిపోయారు.

వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం

మందమర్రిటౌన్, మార్చి 21: ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ విమర్శించారు. గురువారం పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. ఆరు గ్యారంటీల్లో ఎన్ని అమలు చేశారో అర్థం కావడం లేదన్నారు. గత ఎన్నికల్లో తమ పార్టీకి 39 సీట్లు వచ్చాయని, కొన్ని స్థానాల్లో తక్కువ మెజార్టీతో ఓడిపోవడం జరిగిందని, మరో 13 సీట్లు వచ్చి ఉంటే అధికారంలోకి వచ్చి ఉండేవారమని పేర్కొన్నారు. ఓటమి పట్ల నాయకులు, కార్యకర్తలు చింతించవద్దని, పార్లమెంట్ ఎన్నికల్లో ఉత్సాహంతో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రజలు బీఆర్ఎస్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారని, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పోరాడి తెలంగాణ సాధించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్‌దేనని, నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు కొప్పుల ఈశ్వర్, బాల్క సుమన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జె. రవీందర్, ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, నాయకులు మేడిపల్లి సంపత్, రాజారమేష్, రాజ్‌కుమార్, సురేందర్, బండారి సూరిబాబు, వెంకటేష్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

జైపూర్: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ అధ్యక్షుడు అరవిందరావు నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌తో కలిసి పాల్గొన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నాయకులు రిక్కుల మధుకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, గుండు తిరుపతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాల్క సుమన్

చెన్నూరు: కేసీఆర్ పాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలిచిందని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం సంతోషిమాత ఫంక్షన్ హాలులో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, పాల్గొన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	పిబిమాక్స్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40	పిబిమాక్స్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20

మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 11.20,6.20	రంగ 70 - జీడిమెట్ల 2.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.30PM	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15	శ్రీలక్ష్మి క.మం ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీకృష్ణ 70 ఎంఎం - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00	మెట్రో 70ఎంఎం - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 2.15,9.15	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 2.15,9.00	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,8.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం 10.40,4.20,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.20,7.15	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.20,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.35	

BHUVANESHWARI PICTURES

విజయవంతమైన 3వ వారం



కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.45pm	ఎంజిబిఎస్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 4.20pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 3.30,9.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం 10.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm

GLOBAL CINEMAS LLP

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am	పిబిమాక్స్ - చందానగర్ 4.40pm
ఎస్‌బి నోవ - మల్లాపూర్ 1.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

శ్రీదేవి - హన్మకొండ	హరిహర 70 - జమ్మికుంట	వెంకటరమణ 70 - జడ్చర్ల
సత్య 70ఎంఎం - సూర్యాపేట	తిరుమల 70 - కరీంనగర్	పరమేశ్వరి 70 - కొత్తగూడెం
సత్యలక్ష్మి 70ఎంఎం - అచ్చంపేట	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వాసవి 70ఎంఎం ఎ/సి - వైరా

కళారత్న మూవీస్ 7815971127/ 9848028739

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయాలి

గణేశ్‌నగర్, మార్చి21: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి ఆరోహణ 2024 స్టూడెంట్ మీట్ లాంటి కార్యక్రమాలు ఎంతగా ఉపయోగపడతాయని ఎస్‌యూ విసి ఆచార్య సంకశాల మల్లేష్ తెలిపారు. గురువారం శాతవాహన విశ్వవిద్యాలయంలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఏర్పాటు చేసిన శాతవాహన ఆరోహణ 2024 ఎంబీఏ, బీబీఏ విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీలో కొవిడ్ తర్వాత ఒక మంచి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. స్కిల్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అయ్యేవారికి, మార్కెట్‌కు సంబంధించిన వాటికి ప్రిపేర్ అయ్యేవారికి ఉపయోగ పడుతుం దన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, ఇంటర్వ్యూ విధానంపై అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని వివరిం చారు. ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిభ ఉన్న వారిని గ్లోబల్ వ్యవస్థకు అనుగుణంగా తయారు చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్ర మంలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ రాజశేఖర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి హరికాంత్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్వీ శ్రీరంగ ప్రసాద్, డాక్టర్ ఈ మనోహర్, ఎంబీఏ ఫ్యాకల్టీ డాక్టర్ మనోజ్ కుమార్ డాక్టర్ రవి పాల్గొన్నారు.

విజయవంతమైన 2వ వారం



ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.30am
జీవీకే మాల్ - కూకట్‌పల్లి 5.00pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.15pm

తిరందాజ్ 70ఎంఎం ఎ/సి - కరీంనగర్
శ్రీరామ 70ఎంఎం ఎ/సి - జగిత్యాల
శాంతి 70ఎంఎం ఎ/సి - పాల్వంచ
స్వర్ణ క.మం 70ఎంఎం - జనగాం

NAVODAYA PICTURES 9505093322, 9848028739

నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

VAISHNAVI ARTS 8801447725

నేడే బ్రహ్మాండమైన విడుదల



DISTRIBUTION BY PVR INOX PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 6.30,9.45	రంగ 70 - జీడిమెట్ల 11.00,6.00
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సినీటౌన్ - మియాపూర్ 7.50,11.00	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45	తాళ్లూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45	జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	ఆరాధన 70 ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 1.50,10.30	సంపూర్ణ - వనస్థలిపురం 11.00,6.00	శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.45,5.15,7.45,11.10	ఎం.బి మాల్ - కాచిగూడ 3.40,10.40	ఎంజిబిఎస్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.40,4.30,7.40,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.00,4.05,10.15	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40,7.15,10.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20,7.50,11.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎస్‌బినోవ - మల్లాపూర్ 1.15pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆలియాబాద్ 11.00.2.00.6.00.9.00

ఎస్‌2 - వరంగల్	శివ సాయి 70ఎ/సి - జిల	దేవల్ 70 ఎ/సి - కల్వకుర్తి	శ్రీనివాస 70 - హుజూర్‌నగర్
వెంకటేశ్వర 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	రామా 70ఎంఎం - వనపర్తి	వెంకటరమణ 70 - జడ్చర్ల
సాయిరాం 70 - ఖమ్మం	నటరాజ్ 70 - నిజామాబాద్	పిబిఎస్ 70ఎంఎం - నల్గొండ	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
పరమేశ్వరి 70 - కొత్తగూడెం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	వ్యాజలోక 70 - గోదావరిఖని	కాకతీయ 70 - పరకాల
శ్రీనివాస 70 - నర్సాపూర్	భవాని 70 ఎ/సి - కొత్తకోట	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస 70 - జగిత్యాల
			సూర్య క.మం - నెక్కొండ

NTR CINEMAS 9030161717

నేడే చూడండి

రుద్రంగి హీరో ఆశిష్ గాంధీ నటించిన



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45PM

మెట్రో - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

పిబీ ప్లానెట్ - కొంపల్లి 4.50PM	పివిఆర్ - ఎర్రమంజిల్ 5.05PM
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40PM	పివిఆర్ - ముసారాంబాగ్ 8.25PM
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30AM	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 8.00PM
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.05PM	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45PM
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 8.25PM	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30PM
గలేరియా - పంజాగుట్ట 8.15PM	అశోక - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.55PM

TIGER HILLS PRODUCATION 9989522999

మందమర్రిలో చోరీకి యత్నం

మందమర్రిటౌన్, మార్చి 21 : పట్టణంలోని లక్ష్మీభవానీ కాలనీలో గురువారం తెల్లవారుజామున మేకల లక్ష్మణ్ ఇంట్లో దొంగలు చోరీకి యత్నించారు. వెనక తలుపులు పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాను పగులగొట్టగా శబ్దం రావడంతో గమనించిన యజమాని ఫోన్ ద్వారా కాలనీవాసులకు సమాచారం అందించాడు. కాలనీవాసులు రావడంతో దొంగలు పారిపోయారు. లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌లు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. వేలిముద్రలు సేకరించి డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ముగ్గురు దొంగలు పారిపోతుండగా పట్టుకునేందుకు ప్రయత్నించామని స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

మందమర్రిటౌన్, మార్చి 21: పట్టణంలోని కేకే 5 బంగ్లాస్ ఏరియాలో గుడుంబా విక్రయిస్తున్న మనుపాటి సంపత్‌ను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ కేకే 5 బంగ్లాస్ ఏరియాలో తనిఖీలు నిర్వహించగా సంపత్ ఇంట్లో 6 లీటర్ల నాటుసారా లభించిందని తెలిపారు. నెన్నెల మండలం నుంచి నాటుసారాను తెచ్చి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

హాజీపూర్, మార్చి 21: హాజీపూర్‌లో గురువారం ఉదయం అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం లారీలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు పట్టుకున్నామన్నారు. డ్రైవర్ సాయికిరణ్, క్లీనర్ ఎమ్మాజీ ప్రసాద్‌లను విచారించగా మంచిర్యాలలోని గోదావరి నుంచి అక్రమంగా ఇసుకను లోడ్ చేసుకుని జగిత్యాలకు తీసుకువెళ్తున్నట్లు ఒప్పుకున్నారన్నారు. లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

-ఇసుక ట్రాక్టర్ పట్టివేత

హాజీపూర్‌లో బుధవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. పెట్రోలింగ్ చేస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకుని డ్రైవర్ కుర్ర అంజిని విచారించగా ట్రాక్టర్ ఓనర్ బొడ్డు శేఖర్ ఆదేశాల మేరకు వేంపల్లి గోదావరి నుంచి ఇసుకను తీసుకువస్తున్నామని తెలిపారు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం

మందమర్రిరూరల్, మార్చి 21: ఆదిల్‌పేట గ్రామానికి చెందిన లింగంపల్లి లింగయ్య ఇటీవల మృతి చెందగా కుటుంబీకులు గురువారం దశదిన కర్మ నిర్వహించారు. నిరుపేద కుటుంబం కావడంతో స్పందించిన ఫ్రెండ్స్ సేవా దళం సభ్యులు కుటుంబానికి రూ.9700 నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు.

నగదు పట్టివేత

కాసిపేట, మార్చి 21: సోమగూడెం చొప్పరిపల్లె వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా రాయపట్నంకు చెందిన గటికె అంజి బైక్‌ను తనిఖీ చేయగా రూ.60 వేలు లభ్యమైంది. నగదుకు ఆధారాలు లేకపోవడంతో ఎస్ఎస్‌టీ సిబ్బంది సీజ్ చేశారు. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గృహిణి మృతి

శ్రీరాంపూర్, మార్చి 21: శ్రీరాంపూర్ కాలనీలోని గాంధీనగర్‌కు చెందిన అల్లాడి వైష్ణవి చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వైష్ణవి మహిళ సంఘంలో ఆర్‌పీగా పనిచేస్తుంది. బుధవారం ఉదయం ఇంట్లో క్రిమిసంహారక మందు తాగడంతో హైద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. ఆమె మృతికి గల కారణాలు తెలియరాలేదు.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



లక్సెట్టిపేటరూరల్, మార్చి 21: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు భరోసా ఇచ్చేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు ఏసీపీ ప్రకాష్ తెలిపారు. గురువారం గురునానక్ ఫంక్షన్ హాలు నుంచి మున్సిపాలిటీ ప్రధాన రహదారి గుండా పాత బస్టాండ్ వరకు కేంద్ర బలగాలు, పోలీసులతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో భాగంగా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. ప్రజలందరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల రక్షణే పోలీసుల బాధ్యత అని తెలిపారు. కేంద్ర బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న అటవీ రేంజర్

జన్నారం, మార్చి 21: ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కవ్వాల టైగర్ జోన్‌లో పాఠశాలల విద్యార్థులకు అడవుల సంరక్షణపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, విద్యార్థులు అటవీ ప్రాంతంలోని ప్లాస్టిక్, చెత్తను వేరి వేశారు. అనంతరం బేస్ క్యాంపు సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎఫ్ఆర్‌వో లక్ష్మీనారాయణ, ఇందన్‌పల్లి ఎఫ్ఆర్‌వో హఫీజుద్దీన్‌లు మాట్లాడుతూ అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అడవులతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు. ప్రతీ ఒక్కరు అడవులు, వన్యప్రాణులను సంరక్షించాలన్నారు. అనంతరం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అధికారులు, గ్రామస్తులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాసిపేట: అడవులతోనే మానవ మనుగడ కొనసాగుతుందని బెల్లంపల్లి ఎఫ్‌డీవో విజయ్‌కుమార్ అన్నారు. బుగ్గ దేవాలయం సమీపంలోని అటవీ ప్రాంతంలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రమదానం చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను తీసివేశారు. ఆయన మాట్లాడుతూ అడవులను సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. అడవులు బాగుంటే వన్యప్రాణులు సురక్షితంగా ఉంటాయన్నారు. అడవుల ద్వారా వర్షాలు పడి వాతావరణం సమతుల్యంగా ఉంటుందన్నారు. ఎఫ్ఆర్‌వో సుభాష్, డీఆర్‌వోలు తిరుపతి,ప్రవీణ్‌నాయక్, బీట్‌ఆఫీసర్లు పాల్గొన్నారు.

కోటపల్లి: అడవులతోనే మానవ మనుగడ సాధ్యమని, అడవులను సంరక్షించుకోవాలని కోటపల్లి అటవీ శాఖ రేంజర్ ఆర్. రవి అన్నారు. లింగన్నపేట అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లను, చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం లింగన్నపేట నుంచి కోటపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అడవుల అభివృద్ధిపై గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. డిప్యూటీ రేంజర్ లావణ్య, సెక్షన్ అధికారులు రాములు, రాందాస్, బీట్ అధికారులు సాగర్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

హాజీపూర్: అడవులను రక్షించడం అందరి బాధ్యత అని ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు అతహుల్లా, అహ్మద్‌లు అన్నారు. క్వారీ అటవీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు శ్రమదానం నిర్వహించారు. అడవిలోకి వెళ్లే రోడ్లపై పడేసిన ప్లాస్టిక్, చెత్తను శుభ్రం చేశారు. అడవుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, చెట్లను కాపాడితే వర్షాలు సమృద్ధిగా కురిసి వాతావరణం సమతుల్యంగా ఉంటుందన్నారు. అధికారులు తిరుపతి, విజయ్, ఉషారాణి, రత్నసింధు, శ్రీను, కవిత, రాజ్‌కుమార్, స్వామి పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని, అడవులు సమతుల్యంగా ఉంటేనే వర్షాలు కురుస్తాయని మంచిర్యాల డివిజన్ డిప్యూటీ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ సంతోష్ పేర్కొన్నారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ అడవుల సంరక్షణ, పెంపకంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. తవక్కల్ స్కూల్స్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, అటవీ అధికారులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జన్నారంలో అవగాహన కల్పిస్తున్న అటవీ సిబ్బంది

చెన్నూరు: ప్రపంచ అటవీ దినోత్సవాన్ని సందర్భంగా చెన్నూరు రేంజ్ పరిధిలోని కిష్టంపేట గ్రామ సమీపంలోని అంబేద్కర్ ఏకో పార్కులో గురువారం పలు పాఠశాలల విద్యార్థులకు అడవులపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎఫ్ఆర్‌వో శివకుమార్, అధికారులు రమేష్, జావిద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

భీమారం: ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ అధికారులు గుడ్‌మార్నింగ్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్థులు అడవిలో పర్యటించారు. పక్షులు, చెట్ల జాతుల గురించి అధికారులు వివరించారు. బూరుగుపల్లి అటవీ సెక్షన్ అధికారి అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ అడవులతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి


మాట్లాడుతున్న దూలం శ్రీనివాస్

రామకృష్ణాపూర్, మార్చి 21: మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించి వారికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమావేశం మహేందర్ అధ్యక్షతన నిర్వహించి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను గుర్తించి కనీస వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

క్యాతన్‌పల్లి మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేందర్, కార్యదర్శి వెమూర్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, సహాయ కార్యదర్శి నారాయణ, కోశాధికారి దేవావరం, ప్రచార కార్యదర్శి కాసర్ల తిరుపతి, కమిటీ సభ్యులు కూనరపు సరోజన, బి. రవి, రాజాం, పోషం, కాసర్లకుమార్, రాజు, వెంకట్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోలు

దండేపల్లి, మార్చి 21: యాసంగి ధాన్యాన్ని ఐకేపీ సంఘాల ద్వారా కొనుగోలు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ సూచించారు. గురువారం ఐకేపీ కార్యాలయంలో వీవోఏలు, గ్రామైక్య సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లతోపాటు పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం కుట్టే బాధ్యత ప్రభుత్వం సంఘాలకు అప్పగించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచే విధంగా సభ్యులు కృషి చేయాలన్నారు. అనంతరం ఎన్నికలకు సంబంధించి స్వీప్‌పై అవగాహన కల్పించారు. తహసీల్దార్ సంధ్యారాణి, డీపీఎం వేణుగోపాల్, ఏపీఎం బ్రహ్మయ్య, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు అల్లం అనిత, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

రేడియాలజిస్టులు ప్రభుత్వ నిబంధనల మేరకు విధులు నిర్వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 21: జిల్లాలోని రేడియాలజిస్టులు ప్రభుత్వ నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు పేర్కొన్నారు. గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రభుత్వ, ప్రైవేటు రేడియాలజిస్టులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటు అల్ట్రా సౌండ్ జనటిక్ క్లినిక్‌లు రిజిస్ట్రేషన్ చేయించుకుని లైసెన్స్‌లు పొందాలన్నారు. లేకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రేడియాలజిస్టు పట్టాదారులు మాత్రమే పనులను చేయాలని లేకుంటే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ సమావేశంలో రేడియాలజిస్టులు రూప, రవి, శ్రీనివాస్, కీర్తి, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

వేమనపల్లి, మార్చి 21: గొర్లపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను గురువారం ఏపీవో సత్యప్రసాద్, నోడల్ అధికారి సురేష్‌లు పరిశీలించారు. కూలీల మస్టర్‌లను తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయమే పనులను ముగించుకోవాలన్నారు. వెంట నీరు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం దస్నాపూర్‌లోని నర్సరీని పరిశీలించి మొక్కలను సంరక్షించాలన్నారు. ఈసీ మధుకర్, క్షేత్ర సహాయకులు రాజలింగు, వెంకాగౌడ్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

మందమర్రిటౌన్, మార్చి 21 : ఏరియాలోని ఆర్కే ఓసీపీ మేనేజర్‌గా పనిచేసి శ్రీరాంపూర్‌లోని ఇందారం ఓసీపీకి బదిలీపై వెళ్తున్న వెంకటేశ్వర్లును గురువారం జీఎం మనోహర్ సన్మానించారు. జీఎం మాట్లాడుతూ ఓసీపీలో బొగ్గు ఉత్పత్తితోపాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి వెంకటేశ్వర్లు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఓసీపీ ప్రాజెక్టు అధికారులు గోవిందరావు, రమేష్, డీజీఎం రాజన్న, పీఎం శ్యాంసుందర్ పాల్గొన్నారు.

నవజాత శిశువును పంట చేనులో వదిలేసిన తల్లి

పసికందును పీక్కుతిన్న కుక్కలు

భీమిని, మార్చి 21: మంచిర్యాల జిల్లా భీమిని మండలం కేస్లాపూర్‌లో ఓ తల్లి నవజాత శిశువును చేనులో వదిలివెళ్ళగా శునకాలు పీక్కుతిన్న సంఘటన గురువారం చోటుచేసుకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. మేకలకాపరిగా పనిచేసే గొలుసుల గంగ (45) భర్త దివ్యాంగుడు. వీరికి ఇప్పటికే ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. 18 ఏండ్ల అనంతరం గంగ గర్భం దాల్చింది. గురువారం మేకలు కాయడానికి వెళ్లిన గంగ గ్రామశివారులో ప్రసవించగా మరోసారి ఆడపిల్లే పుట్టింది. ఆడపిల్ల అనుకున్నదో.. లేక చాలా ఏళ్ల తరువాత కాన్పు కావడం అవమానంగా భావించిందో తెలియదు కాని ప్రాణాలతో ఉన్న పసికందును గ్రామ శివారులోని చేనులో వదిలి వెళ్లిపోయింది. శిశువుపై కుక్కలు దాడి చేసి రెండు కాళ్లను సైతం తినేశాయి. దీనితో శిశువు మృతి చెందింది. అటువైపు వెళ్ళిన గ్రామస్థులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. శిశువు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. గంగను అదుపులోకి తీసుకున్న పోలీసులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఐసీడీఎస్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ తెలిపారు.

రక్తదానం

రామకృష్ణాపూర్, మార్చి 21: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తం నిధి కేంద్రంలో గురువారం గద్దె రాగడి ప్రాంతానికి చెందిన ఆకనపల్లి సురేష్ స్వామి పది మంది మిత్ర బృందంతో కలిసి రక్తదా నం చేశారు. రెడ్‌క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమి టీ మెంబర్ వి మధుసూదన్ రెడ్డి, జిల్లా కోశాధికారి కే సత్యాపాల్ రెడ్డిలు పాల్గొని రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజే శారు. ఆకనపల్లి సురేష్, వేణుగోపాల్, శ్రీధ ర్, శరత్ , రమేష్ పాల్గొన్నారు.

నకిలీ అధ్యాపకుడి ఘరానా మోసం

- బోగస్ పీజీ సర్టిఫికెట్‌తో విధులు కొనసాగింపు
- 12ఏళ్లుగా బోర్డును మోసం చేసిన వైనం
- తొలగిస్తూ ఉత్తర్వులు జారీ


అధ్యాపకుడిని విధులు నుంచి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు

బెజ్జూరు, మార్చి 21: ఉన్నత చదువులు చదవకపోయినా ఎలాంటి విద్యార్హత పత్రాలు లేకున్నా నకిలీ సర్టిఫికెట్‌తో అధ్యాపకుడిగా చలామణీ అవుతూ ఇంటర్ బోర్డును మోసం చేసిన ఘరానా మోసగాడిని విధుల నుంచి తొలగిస్తూ ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. ఏకంగా పన్నెండేళ్లుగా నెలనెలా వేతనం పొందుతున్న ఓ అధ్యాపకుడిని గుర్తించిన ఇంటర్ బోర్డు ఈ చర్యలకు పూనుకుంది. వివరాల్లోకి వెళితే బెజ్జూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలవేణి నాగరాజు అనే వ్యక్తి బోగస్ పీజీ(ఎమ్మెస్సీ మ్యాథ్స్)సర్టిఫికెట్‌తో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా 2011లో నియామకమయ్యాడు. 2023లో అప్పటి ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణలో భాగంగా ప్రభుత్వం ఆయనను రెగ్యూలరైజ్ చేసింది. ఆయన పీజీ సర్టిఫికెట్‌పై అనుమానంతో బెజ్జూరుకు చెందిన దేవయ్య అనే వ్యక్తి ఆర్టీఐ(సమాచార హక్కు చట్టం) ద్వారా సమాచారాన్ని సేకరించి ఇంటర్‌మీడియెట్ బోర్డు కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. సర్టిఫికెట్ల పరిశీలనకోసం ఏపీలోని చిత్తూరు జిల్లా కుప్పం ద్రావిడ యూనివర్సిటీలో సంప్రదించారు. అక్కడ నాగరాజు చదివినట్లు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో బోగస్ సర్టిఫికెట్‌తో ఉద్యోగం పొందినట్లు గుర్తించిన ఇంటర్ బోర్డు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించింది. జిల్లా ఇంటర్ మాధ్యమిక అధికారి సూచన మేరకు ప్రిన్సిపాల్ రాజయ్య 12-12-2023రోజున బెజ్జూరు పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగరాజుపై కేసు నమోదైంది. దీంతో నాగరాజు అరెస్టు కాకుండా హైకోర్టును ఆశ్రయించి విధుల్లో కొనసాగాడు. ఇంటర్ బోర్డు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టింది. ఆయన పీజీ సర్టిఫికెట్ బోగస్‌గా తేలడంతో విధుల నుంచి తొలగిస్తూ ఇంటర్ బోర్డు బుదవారం జిల్లా మాధ్యమిక విద్యాధికారితో పాటు స్థానిక ప్రిన్సిపాల్‌కు ఉత్తర్వులు అందాయి. కాగా పన్నెండేళ్లుగా ఇంటర్ బోర్డును మోసం చేసి నెలానెలా పొందిన వేతనాన్ని రికవరీ చేయాలని పలువురు కోరుతున్నారు. జిల్లా ఇంటర్ మీడియెట్ అధికారి సైతం శంకర్‌ను వివరణ కోరగా నాగ రాజును విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు అందాయని వివరించారు.

● బోగస్ సర్టిఫకెట్లు ఎక్కడివి?

కొంత మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగంపై గంపెడాశతో ఎన్నో ఏళ్లుగా లక్షలు ఖర్చు చేస్తూ పొద్దంతా చదివినా సర్కారు ఉద్యోగం రాని పరిస్థితులు ఉన్నాయి. ఇదే అదునుగా భావించిన కొంత మంది ఎలాగైనా సర్కారు ఉద్యోగం రావాలని ఎలాంటి సర్టిఫికెట్లు లేకున్నా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొంది నెలనెలా వేతనం తీసుకుంటున్నారు. అయితే బోగస్ సర్టిఫికెట్ల తయారీదారులపై ప్రభుత్వం కూడా పెద్దగా దృష్టి పెట్టడం లేదు. దీంతో రాష్ట్రంలో వివిధ శాఖల్లో బోగస్ సర్టిఫికెట్లతో కొంతమంది ఉద్యోగాలు చేస్తున్నారని తరచూ వెలుగు చూస్తున్నాయి. నకిలీ విద్యార్హత పత్రాలను సృష్టించిన ముఠాను పట్టుకుంటేనే ఇలాంటి అక్రమాలు జరక్కుండా ఉంటాయని పలువురు చెబుతున్నారు. అయితే నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగంలో చేరిన వారిని గుర్తించి విధుల నుంచి తొలగించిన ఉన్నత విద్యాశాఖ బోగస్ సర్టిఫికెట్లు తయారీదారులపై చర్యలు తీసుకుంటుందా అన్న చర్చ స్థానికంగా జరుగుతోంది.

రోడ్డు అధ్వానం

- 15 కిలోమీటర్ల నిడివిలో 150 గుంతలు
- అటవీ అనుమతులే ప్రధాన అడ్డంకి


గుంతలమయంగా మారిన పెంచికలపేట రోడ్డు

బెజ్జూరు, మార్చి 21: సలుగుపల్లి-పెంచికలపేట మధ్య కేవలం 15కిలోమీటర్ల దూరమే అయినా ఆ రోడ్డుపై 150 గుంతలు ఉన్నాయి. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణం చేయడం నరకప్రాయంగా మారుతోందని వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా బెజ్జూరు నుంచి వివిధ అవసరాల నిమిత్తం కాగజ్‌నగర్‌కు వెళ్లాలంటే ఈ రోడ్డుమార్గాన్ని అనుసరిస్తారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం తొలిఏడాదిలో సలుగు పల్లి- పెంచికలపేట మధ్య బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డు నిర్మాణం చేపట్టి దాదాపు పదేళ్లు కావస్తోంది. ఇంతవరకు పూర్తి కాలేదు. 15కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా గుంతలతో ఇబ్బందిగా మారింది.

● రూ. 10 కోట్లు మంజూరు..

రెండేళ్ల క్రితం సలుగుపల్లి-పెంచికలపేట మధ్య రోడ్డు నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం మావోయిస్టు ప్రాబల్య నిధుల కింద రూ.10కోట్లు మంజూరయ్యాయి. అటవీ అను మతులు లేవనే కారణంగా రోడ్డు పనులు చేపట్టలేదు. ఈ రోడ్డుపై ప్రయాణికులు కాగజ్‌నగర్‌కు, అటు దహెగాం, మంచిర్యాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రాంతం నుంచి మంచిర్యాలకు, ఆసుపత్రులకు వెళ్లేందుకు ఈ మార్గం దగ్గరగా ఉండడంతో ప్రజలు ఎక్కువగా ప్రయాణాలు సాగిస్తుంటారు. దీంతో ప్రతినిత్యం ఈ రోడ్డుపై రద్దీ అధికంగా ఉంటుంది. అయితే అటవీ అనుమతులు లేక రోడ్డుపనులు నిలిచిపోయా. కొత్తగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనైనా అటవీ అను మతులు ఇచ్చి రోడ్డు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు. కాగా ఈ విషయమై కాగజ్‌నగర్ ఆర్‌అండ్‌బీ డీఈ లక్ష్మీనారాయణను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా రెండేళ్ల క్రితమే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అటవీఅనుమతుల కోసం ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు.

నిమ్మరసం ప్యాకెట్ల పంపిణీ

ఆసిఫాబాద్, మార్చి 21: ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు గురువారం ఆసిఫాబాద్ డిపో ఆవరణలో డీఎం విశ్వనాథ్ ఉద్యోగులకు నమ్మరసం ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేసవి కాలంలో ఉద్యోగులు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడం కోసం ఈ నిమ్మరసం ప్యాకె ట్లను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌టీఐ సరియ, టీఐ3 భారతి పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు సన్మానం

ఆసిఫాబాద్, మార్చి 21: ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలను చేపట్టిన విశ్వనాథ్‌ను గురువారం రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు మోతె రాజన్న, మల్లేషం, దివాకర్, రాంచందర్, కమలాకర్, సుగుణాకర్, భాస్కర్, సహీద్ పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం

బెజ్జూరు, మార్చి 21: మండలంలోని కుంటల మానేపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కరుణ, హెచ్‌వీ సుచరిత, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్రం సక్కు గెలుపు కోసం పాటుపడాలి

- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ దండె విఠల్


బెజ్జూరులో కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ విఠల్

బెజ్జూరు, మార్చి 21: ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు కోసం కార్యకర్తలు పాటుపడాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కార్యకర్తలతో మాట్లాడారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలతో పాటు పెన్షన్ అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది వైద్యులు లేక పోవడంతో వైద్యం అందడం లేదని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకు వెళ్లారు. తక్షణమే కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఆస్పత్రిలో వైద్యులను నియమించేలా చూడాలని కోరారు. ఆయన వెంట జడ్పీటీసీ పుష్పలత, నాయకులు శ్యాంరావు, శమీయుద్దీన్, రాజన్న, ఖాజా మొయినుద్దీన్, రాజేష్, అమృత తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట: బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిల్లా పని చేయాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఆర్‌ఎస్‌పీ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ సత్తా చాటుతుందన్నారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అందాయని చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం రైతుబంధు, రైతు భీమా పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌దే అని తెలిపారు. ప్రజలకు వీటిపై కార్యకర్తలు వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మహేష్, లహన్‌రాజ్, రమేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి పలువురి రాజీనామా

వాంకిడి, మార్చి 21: వాంకిడి ఎంపీపీ ముండె విమలాబాయితో పాటు సర్వాతి ఎంపీటీసీ మారుతి, సామెల మాజీ సర్పంచు ఆదె మారుతి పలువురు కార్యకర్తలు గురువారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముండె విమలాబాయి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశామని చెప్పారు. ఎంపీపీగా వాంకిడి మండల ప్రజలకు సేవ అందించేందుకు అవకాశాలు కల్పించిన బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే కోవ లక్ష్మికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని కేటీఆర్‌కు పంపిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఆ పార్టీకి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, గుండి ఎంపీటీసీ గాదవేణి మల్లేష్‌తో పాటు మాజీ ఆత్మ ఛైర్మన్లు మారిశెట్టి రమేష్, కురాట్కర్ రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంరావులతో పాటు పలువురు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వెల్లడించారు. రాజీనామా పత్రాలను ఎమ్మెల్యే కోవ లక్ష్మికి అందజేయనున్నట్లు తెలిపారు.

మొక్కల పెంపకానికి స్థల పరిశీలన

సిర్పూర్(టి), మార్చి 21: సిర్పూర్(టి) నుంచి చీలపల్లి, మాలిని, మెట్‌పల్లి గ్రామాలకు వెళ్తున్న పంచాయతీ రాజ్ రోడ్డు విస్తర్ణలో భాగంగా రిజర్వు ఫారెస్టుకు సంబంధించి 45 హెక్టార్ల భూమిలో చెట్లు పోతుండడంతో దానికి బదులుగా రేంజ్ పరిధిలోని ఇటిక్యాల పహాడ్ గ్రామంలో 120 ఎకరాల్లో మొక్కల పెంపకానికి స్థలం పరిశీలిస్తున్నామని ఇండి యన్ ఫారెస్టు సర్వీస్ అధికారి కైలాస్ భీంరావు పవార్ అన్నారు. గురువారం ఇటిక్యాలపహాడ్ గ్రామాన్ని సందర్శించి 120 ఎకరాల భూమిని మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా సిర్పూర్(టి)- మాలిని రోడ్డు నిర్మాణంలో భాగంగా అటవీ శాఖకు సంబంధించిన భూమి పోతుండడంతో ఇటిక్యాలపహాడ్ గ్రామంలోని 120 ఎకరాల్లో ప్లాంటేషన్ మొక్కలు నాటి అటవీ సంపదను పెంచుతామన్నారు. అనంతరం తడోబా నుంచి వచ్చే వన్యప్రాణుల గురించి, అటవీ విస్తీర్ణంపై ఎఫ్ఆర్వో పూర్ణచం దర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రెవాల్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ముసవీర్ అహ్మద్, ఎఫ్ఎస్‌ఓ మోహన్‌రావు, ఎఫ్‌బీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: అటవీ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర అటవీ శాఖ అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ కైలాష్ భీం రావు అన్నారు. గురువారం కాగజ్‌నగర్ రేంజ్ పరిధిలో కంపా నిధులతో చేసిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట డీఎఫ్‌ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్, ఎఫ్ఆర్‌ఓ రమాదేవి, డిప్యూటీ ఎఫ్ఆర్‌ఓ శశిధర్ బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సిర్పూర్‌లో స్థలం పరిశీలిస్తున్న అధికారులు



విద్య, ఆరోగ్యమే లక్ష్యం

- అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమం
- వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై గర్భిణులు, బాలింతలకు అవగాహన
- జిల్లాలో 973 అంగన్‌వాడీ కేంద్రాలు

చింతలమానేపల్లి, మార్చి 21: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా- 2024 కార్యక్రమం చేపడుతున్నాయి. గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యతను విశదీకరించడం కార్యక్రమ లక్ష్యం. పౌష్టికాహారం - విద్య థీమ్‌తో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 973 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 4,896 మంది గర్భిణులు, 4,409 మంది బాలింతలు ఉన్నారు, ఇందులో ఏడు నెలల నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులు 45,261 మంది ఉన్నారు. వీటి పరిధిలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం, విద్యపై అవగాహన కల్పిస్తున్నారు.


అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు (ఫైల్)

తల్లితో పాటు శిశువు..

తల్లితో పాటు శిశువు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించేందుకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత విశిష్టతను అంగన్‌వాడీ కేంద్రాల్లో తెలియజేస్తున్నారు. గర్భిణులు మొదలు ప్రసవం దాకా తొమ్మిది నెలల సమయం పడుతుంది. ఈ కాలాన్ని 270 రోజులుగా లెక్క కడుతారు. ఈ సమయంలో గర్భిణి తీసుకోవల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, పౌష్టికాహారం అంశాలను అంగన్‌వాడీ కేంద్రాల్లో వివరిస్తున్నారు. ఆ మేరకు వారికి పోషకాహారం అంజేస్తున్నా రు. ఇక ప్రసవం తర్వాత తల్లి ఆరోగ్యంతో పాటు శిశు వు ఆరోగ్య పరిరక్షణ చర్యలను పోషణ పక్షం కార్యక్రమంలో వివరిస్తున్నారు.


గర్భిణులకు పోషకాహారం అందజేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది (ఫైల్)

శిశువు జననం నుంచి ముర్రు పాలు పట్టించడం, ఆపై రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాల ఆవశ్యకత ఆరోగ్యం అంశాలను తల్లితో పాటు భర్త, ఇతర కుటుంబ సభ్యులకు సైతం అవగాహన కల్పించే చర్యలను చేపడుతున్నారు. శిశువు రెండేళ్ల వయస్సు కాలాన్ని మొత్తం 730 రోజులుగా లెక్క కడుతున్నారు. ఈ క్రమంలో గర్భిణి నుంచి ప్రసవం వరకు తల్లి ఆరోగ్యం కోసం 270 రోజులు, శిశువు రెండేళ్ల వయస్సు లెక్కన 730 రోజులు ఈ రెండిటినీ కలిపితే వెయ్యి రోజుల ప్రణాళికతో తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణ కాలంగా పరిగణించి ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నారు. వెయ్యి దినాల ప్రత్యేకతను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే కాక గ్రామాలు, మండలాల ప్రధాన కేంద్రాల్లో దృశ్య శ్రవణ మార్గాలు, పోస్టర్లు, కరపత్రాలు, ఇంటింటి సందర్శన తదితర మార్గాల ద్వారా ఐసీడీఎస్ అధికారులు అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రీ ప్రైమరీ దశలో..

పోషణ్ భీ..పడాయి భీ (ఆరోగ్యంతో పాటు విద్య కూడా) సూత్రంతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ దశలో శిశువులకు విద్యపై అవగాహన కల్పించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేస్తున్నారు. చిన్నారులకు అర్థమయ్యేలా ఆట వసువులు, బొమ్మలు ఇతరత్రా మార్గాల ద్వారా వారికి విద్యపై ఆసక్తి కలిగేలా చర్యలు తీసుకుంటున్నారు. చిరు ప్రాయంలోనే పిల్లలకు విద్యపై ఆసక్తి కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ నెల 23వతేదీ వరకు కొనసాగే ఈ కార్యక్రమం 15 రోజుల పాటు సాగే పోషణ పక్షం కార్యక్రమంలో తల్లి, శిశవు ఆరోగ్యం మాత్రమే కాకుండా విద్య ప్రాముఖ్యత వివరణ జరగుతోంది. కాగా పో షణ పక్షం కార్యక్రమంలో ఆయా మండలాల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన బాలింతలు, గర్భిణులు, ప్రీ స్కూల్ పిల్లలకు పోషకాహారం తీసుకోవాల్సిన విధానాలపై దృశ్య రూపకంగా, మౌఖిక వివరణతో వివిధ మార్గాల్లో అవగాహన కల్పిస్తున్నారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 21: రానున్న పార్లమెంటు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కాగజ్‌నగర్ రైతు వేదికలో నోడల్, సెక్టోరియల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలో మొత్తం 676 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సీఈవో ఆదేశాల మేరకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అధికారులు కూడా సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల అధికారులకు ఈవీఎం నిర్వహణ, పోలింగ్ కేంద్రాల పని తీరు విషయంలో అవగాహన ఉండాలన్నారు. పోలింగ్‌కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. నోడల్, తదితర అధికారులు సమన్వయంతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ సురేష్ కుమార్, ఆర్డీవో సురేష్, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కాగజ్‌నగర్: పట్టణంలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు పకగ్బందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాట్లపై వాకాబు చేశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఆర్డీవో సురేష్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

రెబ్బెన, మార్చి 21: అధికారులు ఎన్నికల నియమావళి పాటించాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. గురువారం రెబ్బెనలో కేంద్ర సాయుధ బలగాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్ర సాయుధ బలగాలు పూర్తి సహాయం అందించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తినఆ వెంటనే స్పందించాలన్నారు. ప్రజల్లో మనోధైర్యం నింపేలాపెట్రోలింగ్ నిర్వహించాన్నారు. చెక్ పోస్టుతనిఖీలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ సదయ్య, సీఐ రాణా ప్రతాప్, చిట్టిబాబు, ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో నగదు పట్టివేత

వాంకిడి, మార్చి 21: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర సరిహద్దు ఎన్నికల చెక్ పోస్టు వద్ద గురువారం వాహనాల తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న వేర్వేరుగా వ్యక్తుల నుంచి రూ.2.25 లక్షలు పట్టుకున్నట్లు వాంకిడి ఎస్సై తెలిపారు. మహారాష్ట్రకు చెందిన శ్రీనివాసరావు వద్ద రూ.లక్ష, బల్లార్షాకు చెందిన సంజీవ్ తన కారులో ఆసిఫాబాద్‌కు వెళ్తుండగా రూ.1.25 లక్షల నగదు పట్టుకున్నట్లు వివరించారు. సరైన ఆధారాలు లేక పోవడంతో నగదును సీజ్ చేసినట్లు ఎస్సై సాగర్ తెలిపారు. తనిఖీల్లో ఏఎస్సై పోశెట్టి, ఎంపీఓ అజ్మద్‌పాషా, జూనియర్ అసిస్టెంట్ బాబుభాస్కర్, హెడ్ కానిస్టేబుల్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

జైనూర్: ఎన్నికల కోడ నేపథ్యంలో మండలంలోని జంగాం సమీపంలో జైనూరు పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ముగ్గురి వద్ద రూ. 2 లక్షల 45 వేలు పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి వాహనాలు తనిఖీలు చేస్తుండా ఆసిఫాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున ముగ్గురి వాహనదారుల వద్ద నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. తనిఖీలో సీఐ అంజయ్య, సిర్పూర్(యు) ఎస్సై మాధవ్ పాల్గొన్నారు.

డీడీఎన్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 21: హైదరాబాద్‌లోని తెలంగాణ సార్వత్రిక పరిషత్‌లో గురువారం దూప దీప నైవేద్యం(డీడీఎన్) సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గంలో సిర్పూర్(టి)కి చెందిన గంగు సత్యనారాయణశర్మను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఎన్నుకున్న నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి రాబోవు క్రోదినామ సంవత్సర పంచాంగ అవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అర్చకుల ఆత్మీయ సమ్మేళనంలో అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో 33 జిల్లాల ప్రతినిధులు, అర్చకులు పాల్గొన్నారు.


సత్యనారాయణ

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో

జైనూర్, మార్చి21: మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, జడ్పీపీఎస్ఎస్ పరీక్ష కేంద్రాలను గురువారం జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తనిఖీ చేశారు. ఆయా సెంటర్లలో పరీక్షలు పకడ్బందీగా సజావుగా కొనసాగుతున్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డీవో మధుకర్, సీఎస్ అరుణ తదితరులు ఉన్నారు.

డిమాండ్స్ డేను విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్, మార్చి 21: జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తూ మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం చేపడుతున్న డిమాండ్స్ డేను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు రహెమాన్, ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్ గురువా రం ఒక ప్రకనటలో కోరారు. కార్యక్రమానికి జర్నలిస్టులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాలని కోరారు. దేశ వ్యాప్తంగా ఇండియన్ జర్నలిస్టు యూనియన్(ఐజేయూ) పిలుపు మేరకు నిరసన చేపడుతున్నామని తెలిపారు.

ఎస్పీఎం యాజమాన్యంతో చర్చలు విఫలం

కాగజ్‌నగర్, మార్చి 21: లారీ అసోసియేషన్ సభ్యులు, ఎస్పీఎం యాజమాన్యంతో గురవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సురేష్ సమక్షంలో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. లారీ అసోసియేషన్ అధ్యక్షుడు కిషోర్ బాబు పలు డిమాండ్లను ఎస్పీఎం యాజమాన్యం దృష్టికి తీసుకవచ్చారు. యాజమాన్యం తరుపున ప్రతినిధుల నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. సమ్మెను కొనసాగిస్తామని లారీ అసోసియేషన్ అధ్యక్షుడు కిషోర్ బాబు ప్రకటించారు. ఈ చర్చల్లో లారీ అసోసియేషన్ సభ్యులు, ఎస్పీఎం యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్రిక్తతల మధ్య ఎస్పీఎం అడ్డుగోడ తొలగింపు


ఆందోళన చేస్తున్న పాలకవర్గ సభ్యులు


గోడను కూల్చివేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కాగజ్‌నగర్, మార్చి 21: ఎస్పీఎం అడ్డుగోడల తొలగింపు ప్రక్రియ గురువారం ఉద్రిక్తతకు చోటు చేసుకుంది. మూడు రోజుల క్రితం అడ్డుగోడల తొలగింపు ప్రక్రియను మున్సిపల్ అధికారులు చేపట్టగా యాజమాన్యం ఈ ప్రాంతంలో ముడిసరుకు ఉందని, వీటిని తొలగింపు చేసేందుకు తమకు రెండు రోజుల పాటు అనుమతి జిల్లా అధికారులకు గడువు కోరింది. తర్వాత తొలగింపు ప్రక్రియను నిలిపివేశారు. ఎస్పీఎం యాజమాన్యానికి ఇచ్చిన గడువు ముగిసిందని, అడ్డుగోడలను వెంటనే తొలగించాలని గురువారం ఉదయం ఎస్పీఎం డిస్పెన్సరీ ఎదుట మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగీర్ మాట్లాడుతూ ఎస్పీఎం గోడలకు ఆనుకోని రహదారి ఉందని, ఈ రహదారిని మూసివేసి యాజమాన్యం అడ్డుగోడలను కట్టిందన్నారు. దీంతో ప్రజలు నడిచేందుకు కష్టంగా మారిందని తెలిపారు. అడ్డుగోల తొలగింపు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు కిషోర్ బాబు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం అడ్డుగోడ తొలగింపు చేయగా మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. తమకు విధులకు ఆటంకం కల్పించారని ఎస్పీఎం ప్రతినిధులపై ఫిర్యాదు చేస్తే ఇంత వరకు కేసు నమోదు చేయక పోవడం దారుణమన్నారు. పోలీసులు యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని మండి పడ్డారు. విషయం తెలుసుకొని జడ్పీ ఇన్‌చార్జీ చైర్మన్ కోనేరు కృష్ణారావు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిపై వాకాబు చేశారు. అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడారు. ఎస్పీఎం యాజమాన్యం కోరిన రెండు రోజుల గడువు ముగిసిందని, తొలగించేందుకు ఇంకేంటీ సమస్య అంటూ అక్కడే ఉన్న కమిషనర్‌ను ప్రశ్నించారు. డీఎస్పీ కరుణాకర్ ఆధ్వర్యంలో సీఐ శంకరయ్య, ఎస్సై తొలగింపు ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత ఏర్పడింది. పాలకవర్గ సభ్యులు పక్కాగా తొలగించి ప్రజలకు ఈ రోడ్డును ఉపయోగంలోకి తీసుకురావాలని పట్టుబట్టారు. చివరకు ఎక్స్‌కావేటర్ సహాయంతో మున్సిపల్ సిబ్బంది అడ్డుగోడను తొలగించింది. పాలకవర్గ సభ్యులకు చేపట్టిన ఆందోళనకు అన్ని పార్టీలు మద్దతు తెలిపారు. ఎస్పీ కె.సురేష్‌కుమార్ సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఎస్పీఎంకు సంబంధించిన ఆస్తులను ధ్వసం చేసినందుకు పలువురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ శంకరయ్య తెలిపారు. పలు లారీల అద్దాలను ధ్వంసం చేసిన వారిపై కూడా కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.

ఉపాధిహామీ కూలీలకు పని కల్పిస్తున్నాం

ఆసిఫాబాద్, మార్చి 21: ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పూర్తి స్థాయిలో పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, డీఆర్‌డీవో సురేందర్, పీఆర్ ఈఈ ప్రభాకర్‌లతో కలిసి ఎంపీడీవోలు, ఏపీఎంలు, సీడీపీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దినసరి వేతనం పెంపొందించేందుకు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లాలోని ఎంపీడీవోలు, సీడీపీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ వల్లే బాధిత కుటుంబానికి న్యాయం


చెక్కును అందజేస్తున్న గని అధికారులు

కాసిపేట, మార్చి 21: ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే గాయా లపాలై మృతిచెందిన మచ్చ రమేశ్ కుటుంబానికి న్యాయం జరిగిం దని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ అన్నారు. గురువారం కాసిపేట 2వ గనిలో మృతుని కుటుంబానికి బెనిఫిట్స్‌తో పాటు ఇతర అలవెన్స్‌లను అధికారులు అందించారు. ఈ సందర్భంగా దాగం మల్లేష్ మాట్లాడుతూ జనవరి నెలలో కాసిపేట 2 గనిలో జరిగిన ప్రమాదంలో మచ్చ రమేష్ గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. ఈ క్రమంలో ఏఐటీయూసీ గని ప్రమాదంగా గుర్తించాలని, కుటుం బానికి న్యాయం చేయాలని పోరాటాలు చేశామని చెప్పారు. యాజమాన్యం గని ప్రమాదంగా గుర్తించి మృతుడి కుటుంబానికి అన్ని అలవెన్స్, బెనిఫిట్స్ అందజేసిందని తెలిపారు. కార్యక్రమంలో గని మేనేజర్ లక్ష్మీనారాయణ, వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్, సంఘం నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ వెల్డరు అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలి

శ్రీరాంపూర్, మార్చి 21: సింగరేణి ఇటీవల విడుదల చేసిన ఎక్స్‌టర్నల్ ఉద్యోగ నోటిఫికేషన్లలో ఐటీఐ వెల్డర్ ట్రేడ్ వారికి అవకాశం ఇవ్వాలని సంబంధిత అభ్యర్థులు కోరారు. ఈ మేరకు గురువారం వారు ఏరియా జీఎం బి సంజీవరెడ్డికి వినతిపత్రం అందించారు. తమ లాంటి వారికి అవకాశం లేకపోవడం వల్ల సింగరేణిలో వెల్డర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తాము ఎంతో నిరాశ చెందామని అన్నారు. యాజ మాన్యం పునరాలోచించి ఎక్స్‌టర్నల్ అభ్యర్థులకు వెల్డర్ ట్రేడ్ ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిరిపెల్లి రాజు, తదితరులు ఉన్నారు.

యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమాదం

- ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావు

శ్రీరాంపూర్, మార్చి 21: యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఎస్ఆర్‌పీ 1 గనిలో గురువారం ప్రమాదం చోటు చేసుకుందని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావు ఆరోపించారు. మార్చి నెల సమీపిస్తుండడంతో కేవలం ఉత్పత్తిపై శ్రద్ధ చూపుతూ రక్షణను మరిచారని దుయ్యబట్టారు. ఈ ప్రమాదాకి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే హేమర్ మెన్ సత్యనారాయణ ప్రమాదంలో గాయపడడంతో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించాలని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారన్నారు. కార్మికుల పక్షాన తాము ఎల్లవేళలా నిలబడతామని ఆయన తెలిపారు.

హెచ్ఎంఎస్ నాయకుడు క్షమాపణ చెప్పాలి



కేకే 5 గనిపై మాట్లాడుతున్న సత్యనారాయణ

మందమర్రిటౌన్, మార్చి 21: ఏరియాలోని కేకే ఓసీపీలో ప్రైవేటు వ్యక్తులను తీసుకువచ్చి ఉద్యోగులపై బెదిరింపు చర్యలకు పాల్పడ్డ హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ వెంటనే క్షమాపణలు చెప్పాలని గుర్తింపు సంఘం మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఏరియాలోని కేకే 5 గనిపై కార్మికుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ ఒక యూనియన్‌కు అపార అనుభవం ఉన్న ఆయన ఇష్టారాజ్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. మహిళ ఉద్యోగి కోసం తోటి మహిళ ఉద్యోగులను ఇబ్బందులు పెట్టే చర్యలు మానుకోవాల న్నారు. పై స్థాయి ఉద్యోగులు ఏది చెబితే కింది స్థాయి ఉద్యోగాలు అదే చేస్తారన్నారు. డిగ్రీ, పీజీలు పూర్తిచేసిన మహిళలను ఆఫీసులో ఉంచాలని ఎక్కడా లేదని, అందరు ఒకే విధానమైన పనులు చెప్పాలనేది యాజమాన్యం పాలసీ అని తెలిపారు. హెచ్ఎంఎస్ నాయకులు దళిత ఉద్యోగినిని వేధి స్తున్నారని అనడం ఒక రకంగా బ్లాక్ మెయిల్ చేయడమేనని మండిపడ్డారు. కార్మికులు హెచ్ఎంఎస్ విధానాలను వ్యతిరేకిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. గుర్తింపు సంఘం పై చౌకబారు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, సహాయ కార్యదర్శి సోంశెట్టి రాజేశం, కంది శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, నాయకులు నాగే శ్వర్‌నాయక్, కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం



గని ప్రమాదంలో కార్మికుడికి తీవ్ర గాయాలు

శ్రీరాంపూర్, మార్చి 21: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ 1 గనిలో గురువారం జరిగిన ప్రమాదంలో ఓ కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. మొదటి షిఫ్ట్‌లో విధులకు హాజరైన సాదం సత్యనారాయణ అనే హేమర్‌మెన్ కార్మికుడు హాలర్ రోప్‌ను పరిశీలించేందుకు వెళ్లాడు. అతను రోప్‌ను పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు తాడు తగిలి పుల్లీలో రెండు కాళ్లు పడడంతో పాదం వరకు తెగిపోయాయి. వెంటనే అతడిని ఆర్కే 8 డిస్పెన్సరీకి తరలించి ప్రథమ చికిత్స చేశారు. అనంతరం రామకృష్ణాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు.


గాయపడ్డ సత్యనారాయణ

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

శ్రీరాంపూర్, మార్చి 21 : ఎస్ఆర్‌పీ 1 గని ప్రమాదం ఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

గని ప్రమాదంపై విచారణ చేపట్టాలి

శ్రీరాంపూర్, మార్చి 21: శ్రీరాంపూర్‌లోని ఎస్ఆర్‌పీ 1 గని లో జరిగిన ప్రమాదంపై వి చారణ చేపట్టాల ని సింగరేణి కాలరీస్ ఎం ప్లాయీస్ యూనియన్(సీబీటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్‌లోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఆర్‌పీ 1 గనిలో 6వ సీమ్ 7వ లెవల్‌లో పుల్లీని సరిచేసే క్రమంలో జరిగిన ప్రమాదంలో తన రెండు కాళ్లను పోగొట్టుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. యా జమాన్యం ఉత్పత్తిపై మాత్రమే శ్రద్ధ చూపుతూ రక్షణపై శ్రద్ధ చూపడం లేదన్నా రు. దీనివల్ల కార్మికులు ప్రమాదాలబారిన పడుతున్నారని తెలిపారు. ఇది ముమ్మా టికి రక్షణ కమిటీల వైఫల్యమేనని తెలిపారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, కార్య నిర్వాహక కార్యదర్శి వెంగళ శ్రీనివాస్, నాయకులు కస్తూరి చంద్రశేఖర్, తోడె సుధాకర్, సదానందం, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు

రెబ్బెన, మార్చి 21: సింగరేణి ఉద్యోగులకు నివాస గృహాల కేటాయింపు పారదర్శకంగా చేస్తున్నట్టు ఎస్ఓ టూ జీఎం నరేందర్ తెలిపారు. గురువారం గోలేటి జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్వార్టర్ల కేటాయింపు నిబంధనల మేరకు చేస్తున్నట్టు తెలిపారు. నిబంధనల మేరకు కేటాయించామని తెలిపారు. సమావేశంలో ఇఇ(సివిల్) రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్ అర్చన పాల్గొన్నారు.